క్లుప్తంగా

ఉపాధి హామీ పనుల తనిఖీ



వెంకుపాలెంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఏపీఓ మాచర్ల

పొన్నలూరు: మండలంలోని ఉప్పలదిన్నె, వెంకుపాలెం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీఓ మాచర్ల సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల పనితనం, మస్టర్ రోల్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఒకరి పేరు మీద మరొకరు చేయకూడదన్నారు. అలాగే తల్లిదండ్రులు వారి పేరు మీద పిల్లలను ఉపాధి పనులకు పంపించకూడదని చెప్పారు. ఉపాధి పనులు, మస్టర్ రోల్‌ల్లో ఎలాంటి అవకతవకలు జరిగితే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట టీఏలున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న 606 మంది

కొండపి (సింగరాయకొండ): కొండపి నియోజకవర్గ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 606 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్లు ఆర్‌ఏ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో ఓపీవోలు, అదనపు పోలింగ్ సిబ్బంది 513 మంది ఉన్నారని, అదే విధంగా 93 మంది హోం ఓటింగ్ వినియోగించుకున్నారని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారని చెప్పారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓటు వేయండి



పాకల ఇంటింటి ప్రచారంలో బత్తుల సుప్రజ

సింగరాయకొండ: మండలాభివృద్ధి జరగాలంటే రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని పాకల పంచాయతీ కొత్త ఊరు, మెయిన్ రోడ్డులో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించడం వలన కలిగే ప్రయోజనాన్ని ప్రజలకు వివరిస్తూ ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకలలో తాము చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి రాబోయే ప్రభుత్వంలో తాము చేయబోయే అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఓటు వేయమని అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్ కుమార్ రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, కోడూరి అంకయ్య, ఉప సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి, కేశవరపు కృష్ణారెడ్డి, పిచ్చిరెడ్డి, ప్రళయకావేరి శివ, వాయిల శ్రీను, వాయిల కొండయ్య, కాలేషా, షేక్ పర్వీన్, బుర్ల భాస్కరరెడ్డి, బల్లెకూర సుబ్బారావు, పాలెపు మాధవరావు, రాఘవులు, తిరుపాలు, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకోవాలి

కొండపి (సింగరాయకొండ): నియోజకవర్గంలోని ఓటు కలిగి ఉండి ఎన్నికల విధులకు కేటాయించిన ఫారం–12 బ్యాలెట్ ఓటు నమోదు చేసుకోని వారికి ఫెసిలిటేషన్ ఏర్పాటు చేసినట్లు ఆర్వో కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులలో ఉండి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వారికి మే 7,8 తేదీల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లలో ఫారం -12 ప్రతిని, ఓటరు గుర్తింపు కార్డు వివరాలను కొండపి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేయాలని తెలిపారు.

వెలిగండ్ల టీడీపీలో భగ్గుమన్న విభేదాలు

వెలిగండ్ల: మండలంలోని వెలిగండ్ల పంచాయతీలో టీడీపీ నాయకుల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఆదివారం టీడీపీ కార్యాలయంలో వెలిగండ్ల పంచాయతీలోని నాయకులతో మండల స్థాయి నాయకులు సమావేశం నిర్వహించారు. చెన్నై, హైదరాబాద్, బెంగుళూరు దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను తీసుకొని వచ్చేందుకు నాయకుల నుంచి ఓటర్ల పేర్ల జాబితాను సేకరించారు. ఈ నేపథ్యంలో టీడీపీలో పాత నాయకులు ఒక జాబితాను, కొత్తగా పార్టీలో చేరిన నాయకులు మరో జాబితాను మండల స్థాయి నాయకులకు ఇచ్చారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులు పాతనాయకులకు చెందిన ఓటర్లను కూడా తన జాబితాల్లో చేర్చి మండల స్థాయి నాయకులకు ఇచ్చారు. దీంతో పాత నాయకులకు, కొత్త నాయకులకు మధ్య గొడవ జరిగినట్లు తెలిసింది. నాయకులకు నచ్చచెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

ఉరుములు మెరుపులతో వర్షం

హనుమంతునిపాడు: హనుమంతునిపాడులో సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో వర్షం పడింది. మండలంలోని హనుమంతునిపాడు, హాజీపురం, కొండారెడ్డిపల్లి, నందనవనం, హనుమంతాపురం ,మోరవారిపల్లిలో తేలికపాటి వర్షం కురిసింది.

బాబువి బురిడీ మాటలు

- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ



ఇంటింటి ప్రచారంలో దద్దాల నారాయణ, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఇతర నేతలు

కనిగిరి రూరల్: ఇచ్చిన హామీలను ఒక్కటీ అమలు చేయకుండా 14 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన చంద్రబాబును ప్రజలు ఎందుకు నమ్మాలని వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని ఏరువారిపల్లి, వాగుపల్లి, చీర్లదిన్నె పంచాయతీల్లో సోమవారం రాత్రి గడప గడపకు వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో దోచుకో.. దాచుకో.. పంచుకో.. తప్పా రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నూరుశాతం అమలు చేశామన్నారు. సచివాలయ వ్యవస్థతో దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిలిచారని కొనియాడారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి మాట్లాడుతూ టీడీపీ నేతల కుట్రలను వైఎస్సార్ సీపీ శ్రేణులంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు పెద్ద మోసకారి అని ఘాటుగా విమర్శించారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్ పాలన సాగిందన్నారు. సంక్షేమ లబ్ధిదారులంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, అట్లా రామచంద్రారెడ్డి, దమ్ము వెంకటయ్య, మూలే గోవిందారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, సైకం రామకృష్ణారెడ్డి, దాదిరెడ్డి మాల కొండారెడ్డి, మేడం కృష్ణారెడ్డి, వీరంరెడ్డి కొండారెడ్డి, మారం వెంకటేశ్వరరెడ్డి, ఆటో జగన్, బండారు బాలకృష్ణా, కురుకుంట్ల బాలకొండారెడ్డి, గోసిపాతల ఆంథ్రియా, కేశవరపు నాగయ్య, గొట్టాం శ్రీరాములు, వీరంరెడ్డి బాబు, ముప్పూరి వెంకటేశ్వర్లు, వేముల వెంకట కృష్ణా, ముప్పూరి నాగేంద్రా బాబు, దాసరి నారాయణ, ద్వారశీల చిన వెంకటరెడ్డి, రామచంద్రుని ఐజాక్, గూడా ఓబుల్‌రెడ్డి, ముంగర ఆదాం, పాముల వెంకట సుబ్బయ్య, కొప్పర్తి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: మోసకారి చంద్రబాబు నమ్మి ఓటేస్తే నట్టేట మునిగినట్లే నని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌గఫార్ అన్నారు. పట్టణంలోని 13వ, 10వ వార్డుల్లో వైఎస్ఆర్ సీపీ ఎన్నికల ఇంటింటి ప్రచారం కార్యక్రమంను చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ చంద్రబాబు మ్యానిఫెస్టో అంతా బూటకమన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ లక్ష నుంచి రూ 20 లక్షల వరకు మేలు జరిగిందన్నారు. ఏఎంసీ చైర్మన్ చింతంగుంట్ల సాల్మన్ రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి, వేల్పుల వెంకటేశ్వర్లు, పెన్నా ఏడుకొండలు, నక్కా రామకృష్ణా, దేవరాజ్, పాతిరెడ్డి రాజారెడ్డి, తమ్మినేని సుజాతరెడ్డి, జాస్మిన్, దాసరి మురళీ, శ్రీరాం సతీష్, సయ్యద్ రిజ్వానా ఖాలక్, దేవకి సత్యావతి, పులి విజయలక్ష్మీ, దేవకి రాజీవ్, ఎస్‌కే కరీమున్ ఖాశింసా, పసుపులేటి దీప, పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, జిలాని, ఫయాజ్, సయ్యద్ నాయబ్ రసూల్, రహిమాన్, డాక్టర్ రసూల్, నాగూర్‌వలి, పండ్ల ఖాదర్, కంటు గురవయ్య, నాగూర్‌బీ, భారతీ, షకీలా, కనమర్లపుడి లక్ష్మి మోహన్, దుర్గమ్మ, భాగ్యమ్మ, నాగమణి, మన్సూర్, పఠాన్ ఖాదర్ ఖాన్, గృహసారధులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక



సింగరాయకొండ: పార్టీలో చేరిన వారితో మంత్రి సురేష్



టంగుటూరు వాసులను ఆహ్వానిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌పై అభిమానంతో టంగుటూరు అంబేద్కర్ నగర్ వాసులు సోమవారం పార్టీలో చేరారు. దేవరపల్లి శ్రీను, దేవరపల్లి శరత్, దేవరపల్లి మురళి, దేవరపల్లి రవితేజ, దేవరపల్లి రాజేష్‌ల కుటుంబాలకు చెందిన 25 మంది పార్టీలో చేరారు. వీరికి సింగరాయకొండ మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేవరపల్లి వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదండుని నమ్మితే నట్టేట మునిగినట్లే

సింగరాయకొండ: పచ్చదండు పని.. దోచుకోవటం, దాచుకోవడం అని, ప్రస్తుతం రాష్ట్రం పై పచ్చదండు కన్ను పడిందని ఏదో విధంగా అధికారంలోకి రావడమే లక్ష్యంగా అలవికాని హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయంలో సోమవారం భారీగా పార్టీల చేరికల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కుల, మతాలకు, వర్గ, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికీ నవరత్నాల పథకాలను అవినీతి రహితంగా ఇప్పించారని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో టీడీపీ వారు టీడీపీ వారికే కండువాలు కప్పి ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతున్నారని వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీ లోకి ప్రజలు వలస వెళుతున్నారని టీడీపీ గెలుపు ఖాయమని అసత్య ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈసారి భారీ మెజారిటీతో కొండపి గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ అభ్యర్థిగా తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో 20 కుటుంబాలకు చెందిన 65 మంది షేక్ జిలానీ, కె. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీని వీడి పార్టీలో చేరగా వారికి మంత్రి సురేష్ కండువాలు కప్పి ఆహ్వానించారు. షేక్ పటేల్, యనమల మాధవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



పుల్లగోరుపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు



దర్శి తిమ్మక్కపల్లెలో ప్రచారం చేస్తున్న కదిరి పార్థసారథి

సీఎస్‌పురం(పామూరు): రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికోసం అహర్నిశలు కృషి చేస్తున్న వైఎస జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని కదిరి విద్యా సంస్థల చైర్మన్ కదిరి పార్థసారథి అన్నారు. మండలంలోని దర్శితిమ్మక్కపల్లెలో సోమవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి గెలుపును కాంక్షిస్తూ ప్రచారం చేశారు. ఇర్లా వీరాంజనేయులు, మునగల నారాయణరెడ్డి, ఫకృద్దీన్, రుస్తుం రఫి తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. మండలంలోని పుల్లగూరపల్లి, గోరింట్లపల్లి, పందిళ్లపల్లి, ఉప్పలపాడు, గుంతచెన్నంపల్లి గ్రామాల్లో సోమవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ సోదరిలు వరలక్ష్మి, పుష్ప, వరకుమారి, పుల్లమ్మ, శ్రీదేవిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని కోరారు. పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, యూత్ అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, మేకల బాలుయాదవ్, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, ముడుమాల నారాయణరెడ్డి, ఎస్.ప్రకాష్‌రెడ్డి, మిరియం వెంకటేశ్వర్లు, సూరిపోగు ఆంథోని, వై.ప్రవీణ్‌కుమార్, బసివి చంద్రశేఖర్, వాడా లక్ష్మిరెడ్డి, పులి మాల్యాద్రిరెడ్డి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, కొండా ప్రతాప్ రెడ్డి, పి.సుబ్బరామయ్య, పందిటి వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలు అందాయని ఎంపీపీ గాయం సావిత్రి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి మంజు భార్గవి అన్నారు. మండలంలోని ఉమ్మనపల్లి, ఉసుల్లపల్లి, చిన్నఉమ్మనపల్లి కొత్తూరు, కనకమవారిపల్లి, రంగంపేటల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి గురించి అవగాహన కల్పించారు. బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గాయం బలరామిరెడ్డి, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మాజీ ఎంపీపీ గాయం ఈశ్వరమ్మ, సర్పంచ్ చిన్నమరియమ్మ, బుజ్జి, ఎంపీటీసీ టి.తిరుపతరెడ్డి, ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, గ్రామ కన్వీనర్లు బావమర్దిరాజు, నరేంద్రరెడ్డి, కోదమల జక్రయ్య, జయన్న, గరటయ్య, రామయ్య, బాలగురవయ్య, నరసింహులు, చిన్నపురెడ్డి, బెన్ని తదితరులు పాల్గొన్నారు.

పామూరు: రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమంకోసం పనిచేసే వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మరోమారు పట్టం కట్టి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా అన్నారు. పామూరులో సోమవారం పార్టీ ప్రచారం నిర్వహించి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని నమూనా ఈవీయంలతో ప్రచారం నిర్వహించారు. మండలంలోని బొట్లగూడూరులో ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, కె.రవికిరణ్‌శర్మల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ ఎ.రాగమ్మ, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ షేక్.అబ్దుల్, షేక్.గయాజ్, ఓగూరి ఏడుకొండలు, గాయకవాడ సుహాసిని, పద్మ, రైతుసంఘం మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాసరెడ్డి, చప్పిడి అజయ్, సూరిపోగు మాల్యాద్రి, సింగిల్‌విండో డైరెక్టర్ షేక్.సలీం, షేక్.కరిముల్లా, పలువురు పాల్గొన్నారు.



ఉమ్మనపల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం



పామూరు ప్రచారం చేస్తున్న ఎంపీపీ, ఏఎంసీ వైస్ చైర్మన్, సర్పంచ్

సురేష్ గెలుపు కొండపి ప్రజల గెలుపు



రేణుమాల మాధవ్ మాదిగ, జరుగుమల్లి వైస్ ఎంపీపీ భిక్షాలు



పొన్నలూరులో వైఎస్సార్ సీపీకి మద్దతు తెలుపుతున్న నాయకులు

జరుగుమల్లి: వైఎస్సార్ సీపీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు కొండపి జరుగుమల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో రేణుమాల మాధవ్ మాట్లాడారు. ఆదిమూలపు సురేష్ గెలుపు కొండపి నియోజకవర్గం ప్రజల గెలుపుగా భావించాలన్నారు. అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాదిగలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ, పులి వంశీ మాదిగ, జరుగుమల్లి వైస్ ఎంపీపీ పులి భిక్షాలు, గొడపేరు సుబ్బారావు, గొడపేరు సంజయ్, శింగరాయకొండ మండల అధ్యక్షుడు రావినూతల వెంకటేష్ మాదిగ, కో కన్వీనర్ సూరపోగు మోజేష్, పులి మహర్షి, గొడపేరు బెంజిమెన్, సుధాకర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకే మాదిగల మద్దతు

పొన్నలూరు: రాష్ట్రంలోని దళితుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలు మద్దతు తెల్పుతున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ పేర్కొన్నారు. పొన్నలూరులో సోమవారం మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలవీరాంజనేయ స్వామి ఓటమి భయంతో దళిత కులాల మధ్య చిచ్చుపెడుతున్నారన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలవీరాంజనేయ స్వామి దళితులకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ కొండపిలో దళిత ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఒక్క ఏడాది కూడా సెమీ క్రిస్మస్ వేడుకలు చేయలేదని చెప్పారు. పెత్తందారుల కనుసన్నల్లో ఉండే స్వామి దళితులకు ఏం చేస్తారని విమర్శించారు. ఆదిమూలపు సురేష్ మాల, మాదిగలు రెండు కళ్లుగా భావించి ఉమ్మడిగా దళిత సమావేశాలు నిర్వహిస్తుంటే స్వామి వారి మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పిలుపు మేరకు వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం మాదిగలు మద్దతు తెలపాలని కోరారు. కొండపి ఇన్‌చార్జి రేణుమాల మాధవ్, రావినూతల వెంకటేష్, మోజెస్, మనోహర్, కాకాని ఏసేబు, చుండి ఏసుబాబు, జడ భరత్‌కుమార్, ఏసుపోగు జీవరత్నం, చుండి సుబ్బారావు, నూతలపాటి శివనారాయణ, కాకాని ముసలయ్య, చుండి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర కేజీ రూ. 299

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో సోమవారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 299 పలికింది. 966 కొనుగోలు జరిగగా, 121 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 299 పలకగా, కనిష్ట ధర రూ. 205 పలికినట్లు అధికారులు తెలిపారు.

పొగాకు అత్యధిక ధర రూ. 299

కొండపి (సింగరాయకొండ): స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సోమవారం నిర్వహించిన వేలంలో పొగాకు అత్యధిక ధర పలికిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. గరిష్ట ధర రూ. 299, కనిష్ట ధర రూ. 205, సరాసరి ధర రూ. 266.07, వేలంలో 24 మంది వ్యాపారులు పాల్గొన్నారు. ఈ సీజన్ ఇప్పటి వరకు సోమవారం రైతులకు అత్యధిక ధర దక్కిందన్నారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు



దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరిన పందువ గ్రామస్తులు



పార్టీలో చేరిన కె.అగ్రహారం గ్రామస్తులు



బుక్కాపురంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేతలు



పుల్లగూరపల్లిలో వైఎస్సార్ సీపీలో చేరిన నేతలు

వెలిగండ్ల: మండలంలోని పందువ, కె.అగ్రహారంలో టీడీపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డిలు కండువా కప్పి ఆహ్వానించారు. పందువకు చెందిన కె.సాల్మన్, కె.కోటేష్, కె.డేవిడ్, కె.సోమయ్య, కె.చిన్న, కె.ఈసాక్‌లు, కంకణంపాడు అగ్రహారంకు చెందిన అంగిరేకుల పాపారావు, అంగిరేకుల వీరాదాసు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, నాయకులు వై నాగూర్ యాదవ్, మారం వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పామూరు: మండలంలో వైఎస్సార్ సీపీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. మండలంలోని బుక్కాపురంలో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ యం.గోవర్ధనరాధాకృష్ణమూర్తి, కాపు గంగయ్య ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. కడప శ్రీను, వెంకటేష్, శరాబు కృష్ణ, అవవ మహేష్, పందిటి ఇస్రాయిల్, పందిటి రాంబాబు, కాకి మట్టయ్య, పందిటి ఎలియేజర్, కంచర్ల గురవయ్యలతోపాటు మొత్తం 30 కుటుంబాలు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. సర్పంచ్ మోరబోయిన గోవర్ధన రాధాకృష్ణమూర్తి, రైతుసంఘం మండల అధ్యక్షుడు కందుల శ్రీను, అంబటి కొండారెడ్డి, సూరిపోగు మాల్యాద్రిలు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని పుల్లగూరపల్లి గ్రామంలో టీడీపీకి చెందిన పలు కుటుంబాలవారు ఆ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈసందర్భంగా సోమవారం పుల్లగూరపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన పట్టిబోయిన పెదవెంకటయ్య, వెంకటస్వామిలతో పాటు పలు కుటుంబాల వారికి జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల గెలుపుకు కృషిచేస్తామన్నారు. ముత్యాల నారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతి రెడ్డి, బొర్రాజు రమణయ్య, ప్రకాష్‌రెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి పలువురు పాల్గొన్నారు.

